క్లుప్తంగా

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



కొమురం భీంకు నివాళి అర్పిస్తున్న జీవన్‌రెడ్డి

రాయికల్: మండలంలోని జగన్నాథపూర్, రాయికల్ పట్టణం కొమురం భీం విగ్రహం వద్ద బుధవారం ఆదివాసీల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదివాసులకు అన్ని రకాలుగా ఆదుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రాయికల్‌లో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు కురిసెంగ వేణు, కౌన్సిలర్ కన్నక మహేందర్, తుడుందెబ్బ జిల్లా నాయకులు సోయం విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ కుటుంబానికి జ్యోతక్క పరామర్శ



గద్దర్ భార్యను ఓదారుస్తున్న జ్యోతక్క

మెట్‌పల్లి: ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క పరామర్శించారు. హైదరాబాద్‌లోని గద్దర్ నివాసానికి వెళ్లి అతని భార్య విమల, కుమారుడు సూర్యకిరణ్‌ను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట నాయకులు కొమొరెడ్డి కరం ఉన్నారు.

'ఇంద్రధనస్సు' పరిశీలించిన అబ్జర్వర్



ఒడ్డెలింగాపూర్‌లో అబ్జర్వర్ రంగనాథ్

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్, మైతాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని బుధవారం డబ్ల్యూహెచ్‌వో అబ్జర్వర్ సాయిరంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్ పరిశీలించి గర్భిణులకు, పిల్లలకు వందశాతం టీకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి సతీశ్, సీహెచ్‌వో శ్రీధర్, హెచ్‌ఈవో శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీధర్, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, హేమలత పాల్గొన్నారు.

పశువైద్య కళాశాల సందర్శన



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

కోరుట్ల: పట్టణ శివారులోగల పీవీ నరసింహారావు పశువైద్య కళాశాలను సాయి జీనియస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల హెడ్ సుజాతా సింగ్ జంతువుల పెంపకం, సంరక్షణ,ఆరోగ్య విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ల్యాబ్‌లో పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేశ్, ప్రిన్సిపాల్ సుధారాణి, కోటి నవదుర్గ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్యవైశ్యులు

కథలాపూర్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కథలాపూర్‌లో తహసీల్దార్‌కు ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మైలారపు నరేందర్, నాయకులు బచ్చు కిషన్, రాము, రమేశ్, శ్రీనివాస్, గంగాధర్, దేవయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలకు నిధుల వరద

- కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు రూ.20 కోట్లు మంజూరు
- ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం

మెట్‌పల్లి: నియోజకవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసింది. జిల్లాలో ప్రధానమైన ఈ రెండు పట్టణాలు రోజురోజుకు ఎంతో విస్తరిస్తున్నాయి. ఆ మేరకు మౌలిక వసతులను కల్పించాలనే ఉద్దేశ్యంతో భారీగా నిధులను కేటాయిస్తోంది. ఇప్పటికే పలు వసతులు సమకూరగా, తాజాగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.20 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నిధులతో చేపట్టే పనులకు సంబంధించి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

గతంలో రూ.50 కోట్లు కేటాయింపు..

గత సాధారణ ఎన్నికలకు ముందు రెండు పట్టణాలకు సుందరీకరణ కింద రూ.50 కోట్ల చొప్పున నిధులను కేటాయించింది. గతంలో ఎన్నడూ కూడా ఈ స్థాయిలో కేటాయింపులు జరగలేదు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, శ్మశానవాటికల అభివృద్ధి పనులతో పాటు రోడ్ల విస్తరణ, జంక్షన్ల ఏర్పాటు వంటి పనులను చేపట్టి పూర్తి చేశారు.

రూ.10 కోట్ల పనులకు ప్రతిపాదనలు

- రెండు పట్టణాలకు రూ.10 కోట్ల చొప్పున కేటాయించిన నిధులతో చేపట్టే పనులకు సంబంధించి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు
- ఈ నిధుల్లో నుంచి ఎక్కువగా సీసీరోడ్లు, డ్రెయినేజీలకు వెచ్చించాలని నిర్ణయించారు
- తొందరలోనే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో చర్చించి పనులు చేపడతారు
- ఏ వార్డులో.. ఏ పనులు చేపట్టాలని నిర్ణయిస్తామని అధికారులు చెబుతున్నారు
- మొత్తానికి ఈ నిధులతో రెండు మున్సిపాల్టీల్లో వార్డుల్లో కొంత మేర సమస్యలు పరిష్కారం కానున్నాయి.

ఎమ్మెల్యే సహకారంతో నిధులు



ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చొరవతో టీయూఎఫ్‌డీసీ నుంచి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులను ప్రతి వార్డుకు కేటాయిస్తాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణం ఎంతో అభివృద్ధి చెందింది. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాం.

– రాణవేని సుజాత, చైర్‌పర్సన్

కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన



కోరుట్లలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కోరుట్ల: బీజేపీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. కోరుట్లలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ఐఎఫ్టీయూ జిల్లా కన్వీనర్ చింతా భూమేశ్వర్, యూనియన్ నాయకుడు బర్ల అక్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి 9 ఏళ్లయినా కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. 44 కార్మిక చట్టాలను కుదించి శ్రమ దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. 8 సార్లు దేశ వ్యాప్త సమ్మెలు చేపట్టినా ఫలితం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రామిల్ల రాంబాబు, కారదర్శి మహమ్మద్ ఉస్మాన్, మున్సిపల్, బీడీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా వర్కర్లు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా పాత బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయానికి తరలివెళ్లారు. అనంతరం ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, బర్ల లక్ష్మణ్, చింత భూమేశ్వర్, రాంబాబు, శ్రీకాంత్, వాజిద్ ఉస్మాన్ తదితరులున్నారు.

అంబేడ్కర్ ఆశయాలతో ఉపాధి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్



అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్: అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో విద్య, ఉపాధికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లిలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రజిత, తిరుపతి, ఎంపీటీసీ సౌజన్య, నాయకులు నర్సయ్య, శంకర్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన యువకుడికి అభినందన

జిల్లా కేంద్రంలోని చిలుకవాడకు చెందిన పడాల రాజేశ్వర్ ఎస్సైకి ఎంపిక కాగా, బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ రాజేశ్వర్‌ను జగిత్యాలలో అభినందించారు. అయన వెంట కౌన్సిలర్ క్యాదాసు నవీన్, నాయకులు వేణుగోపాల్, రమేశ్ ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్యం

సారంగాపూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక వైద్యం అందుతోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎడమల జయ కూతురు జగిత్యాల ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం జరుపుకోగా, బిడ్డను ఎత్తుకుని తల్లికి, సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మల్యాల: మండలంలోని మానాల గ్రామానికి చెందిన తరాల రాజ్‌కుమార్ దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందగా, బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. అసెంబ్లీలో ఉండగానే గల్ఫ్ అసోసియేషన్‌తో మాట్లాడి అంబులెన్స్ ఉచితంగా మాట్లాడి తెప్పించడంతో ధన్యవాదాలు తెలిపారు. బల్వంతాపూర్ గ్రామానికి చెందిన నాగుల మొండయ్య ఇల్లు ఇటీవల విద్యుత్ ప్రమాదంలో దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పాక్స్ చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, సర్పంచులు నల్లాల బుచ్చయ్య, గడికొప్పుల రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన సుప్రియకు సన్మానం

వెల్గటూర్: ఎండపల్లి మండలం అంబరిపేటకు చెందిన నిరుపేద నేతకాని వర్గానికి చెందిన ముడిమడుగుల సుప్రియ ఎస్సైగా ఎంపికకావడంతో నేతకాని సంఘం రాష్ట్ర నాయకుడు జాడి బాల్‌రెడ్డి బుధవారం ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి, పేదరికాన్ని జయించి ఈ రోజు ఎస్సైగా ఎంపికవడం చాలా ఆనందంగా ఉందని, చదువుకు పేదరికం అడ్డుకాదని, కష్టపడితే ఫలితం ఖచ్చితంగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం లక్ష్మి, కిష్టయ్య, శివశంకర్, శివకుమార్, రాజయ్య, సత్యం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కథలాపూర్: బీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పస్తం సాయిలు గల్ఫ్‌లో మృతిచెందగా, బాధిత కుటుంబానికి చల్మెడ వైద్య విజ్ఞానసంస్థ చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం రూ. 10 వేలు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి పిల్లల చదువులకు ఆర్థికంగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం

రాయికల్: మండలంలోని మైతాపూర్‌లో బుధవారం చేనేత కార్మికులను బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ చేనేత కార్మికులను ఆదుకుంటారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు సామల్ల అంజలి, నాయకురాలు శివనీతి రమ్య,తీగుల్ల సునీత,విజయ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



పెగడపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు

వెల్గటూర్: ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ పెంచడంతో వెల్గటూర్ మండల రేషన్ డీలర్లు బుధవారం సీఎం కేసీఆర్, మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రేషన్ల డీలర్ల 13 ప్రధాన అంశాల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పెగడపల్లి: రేషన్ డీలర్లకు ప్రభుత్వం చెల్లిస్తున్న కమీషన్ పెంచడాన్ని హర్షిస్తూ మండల రేషన్ డీలర్లు అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కమీషన్ పెంచి తమకు తగిన న్యాయం చేసిందని, ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటామన్నారు. మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మల్లేశం, డీలర్లు పాల్గొన్నారు.

రాయికల్: సీఎం కేసీఆర్ రేషన్ డీలర్లకు కమిషన్ పెంచడంతో బుధవారం మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, శ్రీధర్, రాజలింగం, నర్సయ్య, కృష్ణ, రమణ, సుమన్, సునీత, లక్ష్మీ, మురళీ పాల్గొన్నారు.

గొల్లపల్లి: రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ చిత్రపటాలకు బుధవారం గొల్లపల్లిలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రంలో రేషన్‌డీలర్లు బుధవారం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, కమలాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రేషన్ డీలర్లకు కమీషన్ పెంచడంపై సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రేషన్‌డీలర్లు చిన్నయ్య, జలంధర్, అక్కెల మారుతి, ఏబూజీ ప్రసాద్, భూమగంగారాం, శకుంతల పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



మల్లాపూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న యూత్ నాయకులు

కోరుట్ల: జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కోరుట్లలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాదర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై జెండా ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాందేని మొగిలి, రమేశ్, అప్పం తిరుపతి, దాసరి పురుషోత్తం, వేముల రాజేశ్, చిలుముల లక్ష్మణ్, వొజ్జల లక్ష్మణ్ తదితరులున్నారు.

సోనియాగాంధీ గుడి వద్ద యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావ వేడుక

మల్యాల: ప్రతి ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గడపగడపకూ తీసుకెళ్లి, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నేరెళ్ల సతీశ్‌రెడ్డి అన్నారు. మల్యాలలోని సోనియాగాంధీ గుడి వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెల్మ కృష్ణారెడ్డి, ముత్యం శంకర్, తుంగొపెల్లి మోహన్, కటుకం వినయ్, మర్రి లక్ష్మణ్, చెట్‌పల్లి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: సుదీర్ఘచరిత్ర గల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతు గోపి అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మల్లాపూర్‌లో నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మరిపెల్లి మల్లయ్య, ఆనంద్‌గౌడ్,బాలసాని ప్రణయ్, సోమ నాగార్జున రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

కథలాపూర్: బీమారం మండలం రాగోజీపేట గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం ఉపాధిహామీ పథకం నిధులు రూ. 20 లక్షలు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలసాని లహరిక, ఎంపీటీసీ చెన్నమనేని రమ్య, ఏఈ శిరీషా, ఉపసర్పంచ్ మల్లయ్య, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రైతు భవనం నిర్మాణానికి..

కథలాపూర్: బీమారం మండలం దేశాయిపేటలో రైతు భవనం నిర్మాణానికి జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు బుధవారం భూమిపూజ చేశారు. భవనానికి ఎమ్మెల్యే రమేశ్‌బాబు రూ. 5 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఉదిగిరి రమ్య, సర్పంచ్ నాంచారి స్వప్న, ఎంపీటీసీ దొంతి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి పాల్గొన్నారు.

గుంతల రోడ్లతో ఇబ్బందులు



గుంతలు పడ్డ యామాపూర్- తిమ్మాపూర్ రోడ్డు

ఇబ్రహీంపట్నం: మండలంలోని మెట్‌పల్లి నుంచి గోధూర్, తిమ్మాపూర్, యామాపూర్ వెళ్లే రోడ్డు గుంతలు పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే గుంతలు పూడ్చి వేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు భగీరథ పైపుల కోసం తవ్వడంతో గుంతలు ఏర్పడ్డాయని రాత్రి వేళలో గుంతలో వాహనదారులు చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ చూపి గుంతలు పూడ్చి వేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

రాష్ట్రంలో యువజన వ్యతిరేక పాలన

కోరుట్ల: రాష్ట్రంలో యువజన వ్యతిరేక పాలన కొనసాగుతుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జగదీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ అన్నారు. పట్టణంలో బుధవారం జరిగిన కోరుట్ల నియోజకవర్గ బీజేవైఎం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 11న నిరుద్యోగ, యువత, సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు కలాల సాయి చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

ధర్మపురి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ అన్నారు. చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 10వ వార్డులో బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రెయినేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీరు నిల్వ ఉన్న చోట నీటిని తొలగించారు. కుండీల్లో, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి స్ప్రే చేశారు. కార్యక్రమంలో కమిషనర్ రమేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొడిమ్యాల ఏపీఎంను సస్పెన్షన్ చేయాలి

కొండగట్టు: కొడిమ్యాల మండల ఏపీఎం దేవరాజ్‌ను సస్పెండ్ చేయాలని నమిలికొండ ఎంపీటీసీ మల్యాల సుజాత బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వీవోఏలతో అసభ్యసంగా ప్రవర్తించిన అధికారి మాకొద్దని వీవోఏలందరూ కలిసి జిల్లా పీడీకి ఫిర్యాదు చేసినా.. ఏలాంటి చర్యలు లేకపోవడం ఏంటన్నారు. జిల్లా కలెక్టర్, సెంట్రల్ టీం నమిలికొండ గ్రామానికి వచ్చి విచారణ చేపట్టి అధికారిని సస్పెండ్ చేయలని కోరారు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

పెగడపల్లి: ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులు చెల్లించాలని పీఆర్టీయూటీఎస్ నాయకులు కోరారు. పెగడపల్లి మండలంలోని అయితిపల్లి, నామాపూర్, ఎల్లాపూర్, వెంగళాయిపేట, నంచర్ల పాఠశాలల్లో బుధవారం సందర్శించి సభ్యత్వ నమోదు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అబ్దుల్ జమీల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, మునీందర్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

ధర్మపురి: ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ రొట్టె శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో పలు పాఠశాలల్లో బుధవారం తపస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 317 ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసైనా వారికి ఆ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు బండి మహేశ్, కాశెట్టి రమేశ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాశెట్టి శ్రీనివాస్, దావన్‌పెల్లి రమేశ్, రవీందర్ తదితరులున్నారు.

హర్ ఘర్ తిరంగా ఉత్సవాలకు జాతీయ జెండాలు సిద్ధం

ఇబ్రహీంపట్నం: ఈ నెల 15 న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీ ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసేందుకు గాను హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తపాలా శాఖ కార్యాలయంలో జాతీయ జెండాలను అమ్మకానికి సిద్ధం చేశారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను విక్రయిస్తున్నారు. రూ. 25కే జాతీయ జెండాలను అందచేస్తున్నారు. బుధవారం వేములకుర్తిలో పోస్టాఫీస్‌లో జాతీయ జెండా విక్రయాలు ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ కోటగిరి రమేశ్, బ్రాంచ్ అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ కోటగిరి అశోక్, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం కార్యక్రమం విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం: నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని ప్రతీ ఒక్క కార్యకర్త విజయవంతం చేయాలని బీజేపీ అధ్యక్షుడు బట్టు జకరయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న జాతీయ జెండాలు ఎగురవేసి గ్రామాల్లో మట్టి దీపాన్ని వెలిగించి ప్రాణ ప్రతిష్ఠ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఉడత రాజు, బాలు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు పుప్పెం రాజరెడ్డి, ఉపాధ్యక్షుడు పుప్పెం మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: మండలంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ వైస్ ఎంపీపీ గంగాధర కోరారు. మండలంలోని నందగిరిలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. వైస్ ఎంపీపీ గంగాధర్, సర్పంచ్ రాకేశ్, ఉప సర్పంచ్ అశోక్‌రెడ్డి, సిబ్బంది, గోపాల మిత్రలు, రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు శ్రేష్ఠం

జగిత్యాలరూరల్: తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్ఠమని, ప్రతీ తల్లి పిల్లలకు తాగించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ రూరల్ సూపర్‌వైజర్ లావణ్య అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలో మోరపల్లిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరంలాందని, ప్రతి గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. సర్పంచ్ బొల్లె సత్తమ్మ, అంగన్‌వాడీలు జమున, శైలజ, ఆశ కార్యకర్త హేమలత, పాల్గొన్నారు.

కేజ్‌వీల్స్ నడుపుతున్న వ్యక్తికి రూ.5వేల జరిమానా

మెట్‌పల్లి: మండలంలోని ఆత్మనగర్‌లో రోడ్డుపై కేజ్‌ విల్స్‌తో ట్రాక్టర్‌ను నడుపుతున్న వ్యక్తిని బుధవారం గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టుకున్నారు. అనంతరం అతనికి రూ.5వేల జరిమానా విధించారు. కేజ్‌వీల్స్‌తో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని, వాటిని నడపొద్దని సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు.

సంపద వనాలతో పంచాయతీలకు ఆదాయం

మెట్‌పల్లి: సంపద వనాలతో గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరుతోందని అడిషనల్ కలెక్టర్ దివాకర అన్నారు. మండలంలోని రాంలచ్చక్కపేట, వెల్లుల్ల గ్రామాల్లోని సంపద వనాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పండ్ల మొక్కలను నాటారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ మారు సాయిరెడ్డి, డీఆర్‌డీవో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, సర్పంచ్ గూడురు రజిత తదితరులున్నారు.

సరస్వతీ శిశుమందిర్‌లో గ్రీన్ డే

కోరుట్ల: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యాలయంలో బుధవారం గ్రీన్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పండ్ల చెట్లు, ఫలాల రూపంలో వేసిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రధానాచార్యులు వెంకటేశ్, కరస్పాండెంట్ శ్రీనివాస్, ఆచార్యులు పాల్గొన్నారు.

పశువుల టీకా శిబిరం తనిఖీ

కథలాపూర్: మండలంలోని బొమ్మెనలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకా శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. బుధవారం పశుసంవర్ధకశాఖ ఏడీ బక్కయ్య తనిఖీ చేశారు. ఎన్ని పశువులకు టీకాలు వేశారని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడారు. ఆయన వెంట పశువైద్యాధికారి దివ్యశ్రీ, సిబ్బంది కట్కం రమేశ్, రాజు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

మల్లాపూర్: మండలంలోని వేంపల్లిలో బుధవారం జక్కని చిన్నభూమయ్య (75) అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, వార్డు సభ్యులు, నాయకులు పరామర్శించి, రూ 10 వేల ఆర్థికసాయం అందించారు.

మున్నూరు కాపు సంఘానికి నిధులు మంజూరు

మెట్‌పల్లి: పట్టణంలోని శివాజీనగర్ మున్నూరు కాపు సంఘానికి ఎంపీ నిధుల నుంచి రూ.3లక్షలను మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని బుధవారం సంఘ పెద్దలకు బీజేపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, బొడ్ల రమేశ్, మాజీ జెడ్పీటీసీ సునీత పాల్గొన్నారు.